క్లుప్తంగా

ఓసీపీలో వీడియో సాంగ్ షూటింగ్



షూటింగ్‌ను ప్రారంభిస్తున్న టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఓసీపీలో ఓ వీడియో ఆల్బమ్ సాంగ్ షూటింగ్ చిత్రీకరించారు. సింగరేణి కార్మికుల పని విధానం, వారి జీవిన విధానం ఇతివృత్తంగా దసరా పేరుతో నిర్మిస్తున్న ఈ వీడియో ఆల్బమ్ షూటింగ్‌ను ఆదివారం గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు మంద మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ కార్మికులు తీస్తున్న ఈ వీడియో సాంగ్ మంచి సందేశాత్మకమైందన్నారు. దీనికి సింగరేణి కళాకారుడు చిప్పకుర్తి విష్ణు ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఈ ఆల్బమ్‌కు డ్యాన్స్ మాస్టర్‌గా లింగంపల్లి శేఖర్ వ్యవహరిస్తున్నారు. ఇందులో టీబీజీకేఎస్ నాయకులు అశోక్, అజీజ్, ప్రణయ్, శరత్‌బాబు, దుర్గారెడ్డి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నియామకం




అబ్దుల్‌అజీజ్ గాండ్ల సమ్మయ్య

రామకృష్ణాపూర్: బీఆర్ఎస్ పార్టీ రామకృష్ణాపూర్ (క్యాతనపల్లి)మున్సిపాలిటీ బాధ్యులను నియమిస్తూ ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్కసుమన్ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. పట్టణ అధ్యక్షుడిగా అబ్దుల్‌అజీజ్, పట్టణ ఇన్‌చార్జీగా సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్యను నియమించారు. సమష్టిగా పనిచేస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని విప్ సుమన్ ఇరువురు నాయకులకు సూచించారు. తమపై నమ్మకంతో పార్టీ పట్టణ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యేకు అజీజ్, సమ్మయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

డిస్మిస్ చేసిన ఉద్యోగులను తీసుకోవాలి



మందమర్రిరూరల్: సింగరేణిలోని భూపాలపల్లి ఏరియాలో గైర్హాజర్ పేరిట, విధుల్లో నిర్లక్ష్యం పేరిట యాజమాన్యం అక్రమంగా డిస్మిస్ చేసిన 47మంది ఉద్యోగులను వెంటనే భేషరతుగా ఉద్యోగంలోకి తిరిగి తీసుకోవాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పాలకవర్గం, యాజమాన్యం కార్మికవర్గంపై దాడి చేస్తున్నాయని, అందుకే ఉద్యోగులపై పాశవికంగా వ్యవహరిస్తూ ఉద్యోగం నుంచి తొలగించే కార్యక్రమం చేపట్టిందని ఆరోపించారు. యాజమాన్యం డిస్మిస్ చేసిన ఉద్యోగులను తిరిగి విధులకు తీసుకునేంత వరకు, కార్మిక సంఘాలను కలుపుకుని కార్మిక వర్గం సహకారంతో ఆందోళనలు చేస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు రాజిరెడ్డి, వెల్డి సుదర్శన్, మణిరాంసింగ్ ఠాకూర్, నారాయణ, జాఫర్, నీరటి రాజన్న, దేవి సత్యం తదితరులు ఉన్నారు.

సాక్షి సినిమాలు



మంచిర్యాల	
శ్రీనివాస	:సార్
వెంకటేశ్వర	: వాల్తేరు వీరయ్య
జెమిని సినిమా స్క్రీన్ 1 :	సార్/వినరో భాగ్యము విష్ణుకథ
జెమిని సినిమా స్క్రీన్ 2 :	క్వాంటమానియా /షెహ్‌జాదా
లక్సెట్టిపేట	
మహానంద	: సార్
జన్నారం	
రాఘవేంద్ర	: సార్
చెన్నూర్	
శ్రీశ్రీనివాస	: వినరో భాగ్యము విష్ణుకథ
బెల్లంపల్లి	
రామకృష్ణ	: వినరో భాగ్యము విష్ణుకథ
బాలాజీ	: సార్
సీసీసీ	
దేవి	: వినరో భాగ్యము విష్ణుకథ
తిరుమల	: సార్

- మంచిర్యాలటౌన్



పాతమంచిర్యాల: ఆరే కుల సంఘం ఆధ్వర్యంలో...



లక్సెట్టిపేట: పూలమాలలు వేస్తున్న నాయకులు



వేమనపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ఛత్రపతి శివాజీకి నివాళి

దండేపల్లి/లక్సెట్టిపేట/మంచిర్యాలటౌన్/వేమనపల్లి/మందమర్రిరూరల్/పాతమంచిర్యాల/బెల్లంపల్లి/తాండూర్: జిల్లా వ్యాప్తంగా ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఛత్రపతి శివాజీ ఆశయాలను కొనసాగించి హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని పలువురు సూచించారు. జిల్లా కేంద్రంలోని చింతపండు వాడకు చెందిన సిద్ధి యూత్ సభ్యులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంకులో రక్తదానం చేశారు. తలసేమియా, సికిల్‌సెల్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన రక్తాన్ని అందించేందుకే రక్తదానం చేసినట్లు తెలిపారు. వేమనపల్లిలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం ఏహెచ్ఎస్ పాఠశాల వద్ద విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసి బస్టాండ్ ఆవరణలో జెండా ఆవిష్కరించారు. లక్సెట్టిపేట మండలం కొత్తూరులో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు వెర్రబెల్లి రఘునాథరావు 'ప్రజాగోస బీజేపీ భరోసా' కార్యక్రమం నిర్వహించారు.



దండేపల్లి: ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. తాండూర్‌లో ప్రదర్శనలు, బైక్ ర్యాలీ నిర్వహించి పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమాల్లో జిల్లా కేంద్రంలో ఆర్ఎస్ఎస్ జిల్లా సహ కార్యదర్శి కుమార్ యాదవ్, నగర కార్యదర్శి నర్సయ్య, చంద్రశేఖర్ శెట్టి, ఆరె సంఘం జిల్లా అధ్యక్షుడు రావుజి, సురేశ్, శివాజీ విగ్రహ సాధన కమిటీ సభ్యులు, రాజేశ్, వినయ్, ఎస్.సాయి, ప్రదీప్. నవీన్, ఆర్.సాయి, సాగర్, ప్రశాంత్, జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్, జన్మభూమి నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆరెకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చాప్లే రావుజీ, ఆరెకుల సంక్షేమ సంఘం నాయకులు చౌదరీసురేష్, గౌరే నాన య్య, జల్కరి శంకర్, సాయిరే బాపురావు, బుజా డి శ్రీనివాస్, పాలే పెంటూ, దోకే రమాదేవి, వేమనపల్లిలో ఆరెకుల సంఘం జిల్లా నాయకులు కుబిడె వెంకటేషం, కుబిడె మధుకర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేణుమాధవ్, ఏఎంసీ వైస్ చైర్మన్ లింగాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాలటౌన్: రక్తదానం చేస్తున్న సభ్యులు



తాండూర్: ర్యాలీ చేస్తున్న ఉత్సవ సమితి నిర్వాహకులు



మందమర్రిలో నివాళులర్పిస్తున్న నాయకులు

భక్తులతో కిటకిటలాడిన కత్తెరసాల



కత్తెరసాలలో భక్తుల రద్దీ

చెన్నూర్‌రూరల్: మహాశివరాత్రిని పురస్కరించుకొని మండలంలోని కత్తెరసాల గ్రామంలోని శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయం భక్తజనసంద్రంగా మారింది. భక్తులు బోనాలు పోసి, తీపి పదార్థాలతో స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ఒగ్గు పూజారులతో పట్నాలు వేయించి, స్వామివారికి బండారు వేసి మొక్కులు తీర్చుకున్నారు. అన్నదానాలు చేశారు. ఆలయ ఆవరణలో మహిళలు పూనకాలతో ఊగిపోయారు. ఆలయం భక్తులతో కిటకిటలాడింది. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ బాధ్యులు అందుగుల శ్రీనివాస్, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ మల్లన్న స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.



మొక్కులు తీర్చుకుంటున్న అందుగుల శ్రీనివాస్

ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవలు

మండలంలోని కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గత ఎనిమిదేళ్లుగా జాతర సమయాల్లో భక్తులకు సేవలందిస్తున్నారు. రెండు రోజుల పాటు మొత్తం 45మంది వలంటీర్లు పాల్గొని తమవంతు సాయం చేశారు. వలంటీర్లుగా సేవలు చేసిన విద్యార్థులను పలువురు అభినందిస్తున్నారు.

ఎనిమిదేళ్లుగా సేవలందిస్తున్నారు

గత ఎనిమిదేళ్లుగా విద్యార్థులు ప్రతిసారి జాతరలో సేవలందిస్తున్నారు. తాగునీటిని అందించడం, క్యూలైన్లలో వృద్ధులకు సాయం చేయడం లాంటివి చేస్తున్నారు. మా కళాశాల విద్యార్థులు భక్తులకు సేవలందించడం చాలా సంతోషం.

- ఎండీ.సర్వర్ పాషా, ఎన్ఎస్ఎస్ అధికారి

అందరూ సహకరించారు..



కత్తెరసాల మల్లిఖార్జున స్వామి ఆలయం వద్ద భక్తుల కోసం పని చేయడం అంటే ఎంతో అదృష్టంగా భావించాం. వలంటీర్లందరం చాలా ఉత్సాహంగా పని చేశాం. భక్తులు, గ్రామస్తులు చాలా సహకరించారు.

- ప్రవీణ్‌కుమార్, ఎన్ఎస్ఎస్, వలంటీర్

ఉత్సాహంగా పని చేశాం..



ఎన్ఎస్ఎస్ వలంటీర్లందరం ఎంతో ఉత్సాహంగా పని చేశాం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకున్నాం. దైవసన్నిధిలో సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాం.

- శ్రావణి, ఎన్ఎస్ఎస్, వలంటీర్

'షర్మిల అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం'



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తూ...



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

మందమర్రిరూరల్: వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిలను అరెస్ట్ చేయడాన్ని వైఎస్సార్‌టీపీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి అజీమొద్దీన్ పేర్కొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం నిరసన తెలిపి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు ప్రభుదేవ్, కవిరాజ్, అబీద్, రమేష్, సతీష్, రాజేందర్ ఉన్నారు.

లక్సెట్టిపేట: వైఎస్సార్‌టీపీ అధినేత్రి షర్మిళ పాదయాత్రను భగ్నం చేసినందుకు మండలంలోని వైఎస్సార్‌టీపీ నాయకులు ఆదివారం స్థానిక ఐబీ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. పాదయాత్రను అడ్డుకుంటే ఊరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కో ఆర్డినేటర్ కారుకూరి సురేందర్, యువజన నాయకులు షమీర్, ప్రచార నాయకులు మనోజ్‌కుమార్, నాయకులు వెంకటస్వామి, హాజీ పాల్గొన్నారు.

పవర్‌కట్ ప్రాంతాలు



లక్సెట్టిపేట: దండేపల్లి, లక్సెట్టిపేట మండలాల పరిసర ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ ప్రభాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు మండలాల్లోని కొన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ప్రజలకు సహకరించాలని తెలిపారు.

మెటల్ వేశారు.. బీటీ మరిచారు



పూర్తైన మెటల్ రోడ్డు పనులు

దండేపల్లి: మండలంలోని చింతపల్లినుంచి నాయికపుగూడ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన పథకంలో భాగంగా రోడ్లు, భవనాల శాఖ ద్వారా రూ.4.48కోట్లు, నిధులు మంజూరయ్యాయి. ఈ పనులకు 2020 నవంబర్ 11న పెద్దపల్లి ఎంపీ వెంకటేష్‌నేత, మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. కానీ పనులు నేటికి పూర్తికాలేదు.

సా..గుతున్న పనులు...

పనుల ప్రారంభానికి రెండేళ్ల క్రితం శంకుస్థాపన జరిగితే, అది జరిగిన ఏడాది తర్వాత పనులు మొదలు పెట్టారు. గతేడాది ఏప్రిల్ నెలలో మెటల్‌రోడ్డు నిర్మించారు. అంతటితో పనులు మళ్లీ నిలిపి వేశారు. ఇక బీటీ గురించి మరిచిపోయారు. దీంతో రోడ్డు నిర్మాణం పనులు నత్తకంటే అధ్వానంగా సాగుతున్నాయనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పనుల ప్రారంభంలో ప్రజాప్రతినిధులు చూపించిన ఆర్భాటం, పనులు పూర్తిచేయించడంలో చూపడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. రెండేళ్లు గడచిన రోడ్డుపనులు పూర్తికాకపోవడంపై సంబంధిత అధికారులు, గుత్తేదారు తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఏఈఈ సుధాకర్‌ను సంప్రదించగా కూలీల కొరత కారణంగా బీటీ పనులు చేపట్టలేదు. త్వరలో ప్రారంభించి పూర్తిచేస్తామని చెప్పారు.

కనుల పండువగా శివపార్వతుల కల్యాణం



కల్యాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దివాకర్‌రావు



జన్నారం: కల్యాణం జరిపిస్తున్న వేదపండితుడు, పాల్గొన్న దంపతులు

మంచిర్యాలఅర్బన్: పాత గర్మిళ్ల భక్తాంజనేయస్వామి దేవాలయంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం కనుల పండువగా సాగింది. ఆదివారం రాత్రి 10.30గంటలకు ప్రారంభమైన కల్యాణ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా కూచిపూడి ప్రదర్శన అలరించింది. వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే దివాకర్‌రావు, మున్సిపల్ చైర్మన్ రాజయ్య, కౌన్సిలర్ శ్వేత రమేష్, అర్చకులు శ్రీనివాస్, రమణయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, గంగాధర్, మధు, రమణచారి, విజయ్‌కుమార్, బాబు, అంజన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జన్నారం: మండలకేంద్రంలోని శ్రీ కేతేశ్వర కంకాలమ్మ ఆలయంలో మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు నర్సింగరావు దంపతులు శివపార్వతుల కల్యాణం జరిపించారు. కళ్యాణాన్ని తిలకించడానికి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నర్సయ్య, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మందల మల్లన్న నాగవెల్లి పట్నాలు



పట్నాల వద్ద పూజలు చేస్తున్న ఒగ్గు పూజారులు

నెన్నెల: మండలంలోని కోణంపేట, ఖర్జీ మధ్యలోని అటవీ ప్రాంతంలో గుడిచింతల మందల మల్లన్న దేవాలయంలో ఆదివారం నాగవెల్లి పట్నాల ఉత్సవాలు ఒగ్గు పూజారి ఏనుగుల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివరాత్రికి ప్రారంభమైన జాతర సోమవారం నాగవెల్లి ఉత్సవంతో ముగిసింది. మలిఖార్జున స్వామి, భ్రమరాంబకు పట్టువస్త్రాలు సమర్పించి పసుపు, కుంకుమ, బియ్యంతో ఆలయం ఎదుట పట్నాలు, ముగ్గులు వేసి ఒగ్గు పూజారులు డోలు డమరుకాలతో ప్రత్యేక పూజలు చేశారు. మల్లన్న స్వామి చరిత్రను ఒగ్గు కళాకారులు వినిపించారు. వివిధ మండలాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం రద్దీగా మారింది. చుట్టు అడవి పక్కనే పెద్ద వాగు ఆహ్లాదకరమైన వాతావరణం మధ్యలో మల్లన్న గుడి ఉండటంతో సమీప మండలాలైన కోటపల్లి, వేమనపల్లి, కన్నెపల్లి, భీమిని, నెన్నెల మండలాల నుంచి భక్తులు ఆటోల్లో, ఎడ్లబండ్లలో అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతరలో బొమ్మలు, కొబ్బరికాయలు, తినుబండారాల దుకాణాలు వెలిశాయి. నాగవెల్లి అనంతరం పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

ఘనంగా పావురాజేశ్వరుడి జాతర

- అధికసంఖ్యలో తరలివచ్చిన భక్తులు



పావురాజేశ్వరున్ని దర్శించుకుంటున్న భక్తులు



నిలువెత్తు బంగారం సమర్పిస్తున్న భక్తురాలు

దండేపల్లి: మండలంలోని పెద్దపేట సమీపంలో యాదవకులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీ పావురాజేశ్వరుడి(పావురాయుడు) ఆలయంలో ఆదివారం జాతర ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దేవుడిని దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో నైవేద్యాలు వండి సమర్పించారు. బంగారం(బెల్లం)తులాభారం వేసి, పిల్లల పుట్టువెంట్రుకలు తీసి మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు.ధ్వజ స్తంభం వద్ద కొబ్బరికాయలు కోరికలు నెరవేరాలని వేడుకున్నారు. ఏటా మహాశివరాత్రి తెల్లారి నిర్వహించే ఈ జాతరకు జిల్లాతో పాటు వివిధ జిల్లాలకు చెందిన యాదవకులస్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చారు. సుమారుగా రెండు వేలకు పైగా భక్తులు హాజరయ్యారు.



ధ్వజస్తంభం వద్ద భక్తుల పూజలు

మంచిర్యాలలో రథోత్సవం



మంచిర్యాలఅర్బన్: స్థానిక విశ్వనాథస్వామి దేవస్థానంలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు, శివపార్వతుల కల్యాణం పురస్కరించుకుని ఆదివారం రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 16న వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం, ఈ నెల 18న శివపార్వతి కల్యాణం అంగరంగ వైభవంగా జరగ్గా ఆదివారం ఆలయం నుంచి శ్రీ అలివేలు మంగసహిత శ్రీ వేంకటేశ్వరస్వామి, శివపార్వతులను ఉత్సవ విగ్రహాలతో రథోత్సవం చేపట్టారు. విశ్వనాథ ఆలయం నుంచి పట్టణ పురవీధుల మీదుగా శ్రీనివాస్‌టాకీస్ రోడ్, మున్సిపల్ రోడ్ మీదుగా రథోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు భట్రాచార్య, నరహరిశర్మ, బాలక్రిష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

వేలాల జాతరకు తరలివెళ్లిన ప్రజలు

భీమారం: వేలాలలో నిర్వహించే జాతరకు మండలంలోని భక్తులు తరలివెళ్లారు. కుటుంబసమేతంగా తరలివెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. బోనం(నైవేద్యం) వండి సమర్పించారు. పిల్లాపాపలను సల్లంగ చూడుమని వేడుకున్నారు.